సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 25 జనవరి 2025
పేజీలు 8

### రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో

# ప్రభుత్వం విఫలం

- కూటమి ప్రభుత్వ హయాంలో మెడికల్ కళాశాలలో నిర్వీర్యం
- ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోతే ఫిబ్రవరి 5 న ఆందోళన
- వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్ వి. మోహన్ రెడ్డి

2 లో



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్వీ మోహన్ రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా విద్యా శాఖ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామ రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో పాఠశాల విద్య బలోపేతంపై ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖాధికారులు, ఎంఈఓలతో, సంబంధిత జిల్లా అధికారులతో రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమిషనర్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా శాఖ కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో విద్యా శాఖకి సంబంధించి ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించిందన్నారు. అదే విధంగా 45 వేల ప్రభుత్వ పాఠశాలలకు గాను లక్షా 88 వేల టీచర్లు ఉన్నారని, 35 లక్షల మంది విద్యార్థులు ఉన్నారన్నారన్నారు. పాఠశాల కేంద్రంగా అమలవుతున్న



మాట్లాడుతున్న కమిషనర్

మిగతా 2లో

### ప్రభుత్వ పాఠశాలల్లో

# విద్య బలోపేతం చేయడమే లక్ష్యం

- విద్యా శాఖ కమిషనర్ వి.విజయరామరాజు



కమిషనర్‌కు స్వాగతం పలుకుతున్న డీఈఓ శామ్యూల్ పాల్

ఎర్రబంగారం .. తెల్లబోయింది.. పండిన పంటలో సగం పంటను మచ్చతెగులు మింగేసింది.. అసలే ధరలు లేవంటూ అన్నదాత గగ్గోలు పెడుతుంటే ఎర్రని మిరపలో తెల్లటి కాయలను ఏరేస్తుంటే అన్నదాతకు కన్నీళ్లు తప్ప ఏమి కనిపించడంలేదు.. మంచి మిర్చికే తగిన ధరలు అందక అప్పులు తీర్చేదెట్లా అంటుంటే.. తెగుళ్ల బారిన పడ్డ మిరపతో మరింత ఆవిరయ్యారు.. కర్షకలోకం శుక్రవారం పెద్దకడుబూరు మండలంలో ఓ చిన్నకారు రైతును మేజర్‌న్యూస్ పలుకరించగా మాట్లాడలేక కన్నీరు మున్నీరు అయ్యారు..

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఈ ఏడాది పంటల దిగుబడులు అంతంతమాత్రంగానే ఉన్నాయి.. ఎకరాని 30 నుండి నలబై క్వింటాళ్లు పండే మిరుప పంట 11 నుండి 15 క్వింటాళ్లకు దిగుబడులు పడిపోయ్యాయి.. అందుల్లో మచ్చ తెగులుతో తెల్లకాయలుగా సగానికి సగం కాయలు రంగుమారిపోయ్యాయి.. బాగున్న మిర్చినే ధరలు 10 వేల రూపాయల మేర పలుకుతూ రైతన్నను వెక్కిరిస్తుంటే.. తెల్లకాయలు కొనే నాథుడే కరువయ్యారు.. వాటి ధర నాలుగువేలకు అంటే కూడా కొనుగోలుకు వ్యాపారులు ముందుకు రావడంలేదని కొనేవారు లేక

మిగతా 2లో

- మచ్చతెగులుతో మిరప రైతు కుదేలు..
- ధరలు లేక అప్పుల భారం
- సగానికి సగం పంట ఆవిరి..
- కొనేవారులేక కళ్లాలోనే పంటలు..



తెల్లకాయల రాసిని చూపుతున్న రైతు

# ఎర్రబంగారం.. తెల్లగైపోయింది..!!



మిరపలో తెల్లకాయలు ఎరుతున్న కూలీలు

### భారీగా తగ్గిన

# మినుము దిగుబడి

- ఎకరాకు క్వింటా మాత్రమే..
- తెగుళ్లు, అధిక వర్షాలే కారణమంటూ ఆవేదన
- గిట్టుబాటు ధర లేక మినుము రైతులు విలవిల



రహదారిపై మినుములను ఆరబెడుతున్న రైతులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఆరుగాలం కష్టించి పంటలు సాగు చేసే అన్న దాతలకు ప్రతి ఏడాది ఏదో ఒక రూపంలో నష్టాలను చవిచూస్తున్నారు. నెల తిరగక ముందే మూడు తుఫాన్లు రావడంతో అన్న దాత కుదేలయ్యాడు. మండలంలో మినుము పంటను రెండు వేల ఎకరాల్లో సాగు చేశారు. 90రోజులపాటు పంటను

మిగతా 2లో

### అరికెరలో ఫీల్డ్ అసిస్టెంట్

# దారుణ హత్య..

- కళ్ళలోకి కారం చల్లి.. వేట కొడవళ్ళతో హత్య చేసిన దుండగులు..
- టీడీపి నాయకుడి ప్రోద్భలంతో నరికారని ఆరోపించిన కుటుంబ సభ్యులు,
- ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేయాలంటూ బెదిరించిన టీడీపీ నాయకులు..



బండారి ఈరన్న పాత చిత్రం.

6 లో

కురువ బండారి ఈరన్న వేటకొడవళ్లతో చంపిన దృశ్యం

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలను

# నెరవేరుస్తున్నాం

- మున్సిపాలిటీ నూతన కార్యాలయాన్ని పరిశీలిస్తున్నాం
- క్రీడా సంస్థకు ఇచ్చిన స్థలాన్ని వెనక్కి తీసుకొనే అవకాశాలను చూస్తున్నాం..
- మున్సిపాలిటీలో రూ.15 కోట్ల బకాయిలు
- బ్రిడ్జి నిర్మాణాల పూర్తికి ప్రాధాన్యత
- విలేకరుల సమావేశంలో మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్డు, మంచినీటి సదుపాయాలను కోరారని గుర్తు చేశారు. అందులో భాగంగా గత మూడు రోజుల నుంచి 34 పనులకు రూ. 5.60 కోట్ల

మిగతా 2లో



మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

# రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో ప్రభుత్వం విఫలం

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** దావోస్ పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో ప్రభుత్వం విఫలం అయింది అన్ని వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని ఎస్వీ కాంప్లెక్స్ నందు కేఎంసీ కమిషనర్ బివై రామయ్య,పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ తో కలిసి ఎస్వి మోహన్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ ను ప్రోమోట్ చేయడానికి చంద్రబాబు దావోస్ పర్యటనకు వెళ్లారని అన్నారు.దావోస్ వెళ్లి ఏమి పెట్టుబడులు సాధించారు అని చెప్పాలని డిమాండ్ చేశారు.దావోస్ నుంచి పెట్టుబడులు తీసుకురాలేకపోయామని రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పులివెందుల మెడికల్ కాలేజికి సీట్లు వద్దని రాష్ట్ర ప్రభుత్వం ఇలా రాసిందన్న విషయం ప్రజలకు తెలిసిపోయింది అన్నారు.మెడికల్ కాలేజీలు కూటమి కోటరీకి ప్రైవేట్ కు అప్పగిస్తున్నారు అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ మెంట్ బకాయిలు చెల్లించాలని లేకపోతే విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఫిబ్రవరి 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిరసన ర్యాలీలను నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ నారా లోకేష్ ను సీఎం చేసేలా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఎత్తుగడ వేశారని అందులో భాగంగానే దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి టీజీ భరత్ తో అలా మాట్లాడించారని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో రాబోయే రోజులు ప్రజలు తిరగబడే రోజు వస్తుందని అన్నారు. అనంతరం కర్నూల్ మేయర్ బివై రామయ్య మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లక్ష 70 వేల కోట్లు పెట్టుబడులు తెచ్చి హైద్రాబాద్ లో ఘన స్వాగతం అందుకుంటే మరోవైపు దావోస్ నుంచి పెట్టుబడులు తేలేక మొహం చెల్లక చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్నారు అన్ని అన్నారు.ప్రజలు, నాయకుల నుంచి డిమాండ్ ఉందని లోకేష్ ను ఆ సీట్లో కూర్చోబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు అన్ని అన్నారు. ఈ సమావేశంలో వైకాపా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# భారీగా తగ్గిన మినుము దిగుబడి

(మొదటి పేజి తరువాయి)

కంటికి రెప్పలా కాపా డుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి భారీగా తగ్గిపోయింది. ఒక్కొక్క రైతు రెండుసార్లు మినుము విత్తనం వేశారు. ఎకరాకు రూ.20వేల నుంచి రూ.40 వేలు పెట్టుబడి పెట్టారు. దిగుబడి మాత్రం ఎకరాకు క్వింటా నుంచి రెండు క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని లబోదిబోమంటున్నారు. ధర కూడా త గ్గిపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత ఏడాది క్వింటా మినుము ధర రూ.9 వేలు నుంచి రూ.12 వేలు దాక పలికిందని, ఈ ఏడాది రూ. ఐదు వేలు నుంచి రూ.ఆరు వేలు దాక తగ్గింది. మినుములు కూడా నాసిరకంగా ఉన్నాయని, వ్యాపారులు కొనడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు మిను ము పంటను కోత కొయ్యకుండానే వదిలేశారు. ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్లు దిగుబడి రావాల్సి ఉండగా క్వింటా దిగుబడి మాత్రమే రావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తెగుళ్లు, అధిక వర్షాలతో మినుము పంట దెబ్బతిని భారీ నష్టం మిగిల్చిం దని రైతులు విలపించారు. పండిన పంటకు ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

**తీవ్రంగా నష్టపోయా..- రఘురామయ్య, రైతు, రాంపల్లె :** 15 ఎకరాల్లో మినుము పంట సాగు చేసి తీవ్రంగా నష్టపోయా. పెట్టిన పెట్టు బడి చేతికందలేదు. ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.40 వేలు దాక పెట్టుబడి పెట్టా. దిగుబడి తగ్గింది. ధర లేకపోవడంతో నష్టపోతున్నాం. మినుము పంట ఈ సారి రైతులను నట్టేటా ముంచింది.

**కూలీల డబ్బులు కూడా రాలేదు- లక్ష్మీదేవి మహిళారైతు, రాంపల్లె :** ఐదు ఎకరాల్లో మినుము పంట సాగు చేశా. పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. ఎకరాకు 2 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. తుఫాన్ దెబ్బతో పంట దెబ్బతినింది. పెట్టుబడి కూడా వచ్చేలా లేదు. ధర లేక నష్టపోతున్నాం. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలి.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

(మొదటి పేజి తరువాయి)

ఖర్చుతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ప్రధానంగా నంద్యాల పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు మూడు బ్రిడ్జిలను గుర్తించామన్నారు. వాటిని త్వరితగతిన పూర్తి చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. శుక్రవారం పట్టణంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో భాగంగా నంద్యాల మున్సిపల్ కార్యాలయంకు చేరుకున్నన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నంద్యాలలో అంతా అభివృద్ధి చేశామని చెప్పమని, కొంత మాత్రం చేశామన్నారు. దేవనగర్ నుంచి పద్మావతినగర్ వరకు బ్రిడ్జి, శ్రీరామ థియేటర్ వద్ద బ్రిడ్జి, రాణిమహరాణి వద్ద బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. 2017 నంద్యాల ఉప ఎన్నికల సమయంలో తెలుగుదేశం ప్రభుత్వ హయంలో మంజూరు చేశామన్నారు. ఇప్పటికి 8 సంవత్సరాలు అయిన పూర్తి కాలేదన్నారు. గత ప్రభుత్వ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత బ్రిడ్జి నిర్మాణ వ్యయం పెరిగిపోయందని, రోడ్డు నిర్మాణానికి భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. జిల్లా కేంద్రానికి అనువైన మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు 3 నుంచి 4 ఎకరాలు స్థలం కావాల్సి ఉంటుందన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం తక్కువగా ఉందన్నారు. మున్సిపాలిటీకి చెందిన స్థలాన్ని గత పాలకులు క్రీడా సంస్థలకు అప్పగించడం హస్యాస్పదంగా ఉందన్నారు. ఆ స్థలాన్ని తిరిగి వె నక్కి తీసుకొని అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మున్సిపాలిటీ స్థలం కార్యాలయాన్ని నిర్మించుకొనే వాళ్లమన్నారు. లేకపోతే కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టి ఉంటే ఆదాయం వ చ్చేదన్నారు. క్రీడా సంస్థ పట్టణ శివారు ప్రాంతాల్లో ఉండాలన్నారు. దీనిపై ఆ శాఖ మంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డితో మాట్లాడటం జరిగిందన్నారు. గతంలో ముందు జాగ్ర త్త స్వర్గీయ ఎన్‌టిఆర్ హయలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కళా వెంకట్రావ్‌తో పాత మున్సిపాలిటీని క మర్షియల్ కాంప్లెక్స్‌గా మార్చి నూతన మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించామన్నారు. 40 ఏళ్లు అయిందని ఇప్పటికే మూడు నుంచి నాలుగు సార్లు వ రదలు వచ్చినప్పుడు నంద్యాల మున్సిపాలిటీలోకి మూడు నుంచి నాలుగు అడుగుల నీళ్లు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు పరిసర ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం జరగడం, కుందూ నీటిని మళ్లించడం వల్ల వరదలు వచ్చినప్పుడు నీళ్లు రావడం లేదన్నారు. మున్సిపాలిటీలో రూ.15 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. మున్సిపాలిటీకి బకాయి ఉన్న వారు కోర్టులను ఆశ్రయించి చెల్లించడం లేదన్నారు. మున్సిపాలిటీకి చెల్లించాల్సిన వాటిని చెల్లిస్తే ప్రజలకు ఉపయోగిస్తామన్నారు. 15 ఆర్థిక సంఘం నిధులు రావాల్సి ఉందన్నారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన పనులు మార్చినాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ పనులను పూర్తి చేస్తే మరిన్ని నిధులు మంత్రిని అడిగవచ్చునన్నారు. మున్సిపాలిటీ చెల్లించాల్సిన పాత బకాయిలు ఉన్నాయన్నారు. వాటిని చెల్లించి ఈ పనులు పూర్తి చేసి వీటికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కాంట్రాక్టర్లతో మాట్లాడి డబ్బులు ఇస్తామని చెప్పి పనులు మొదలుపెట్టామన్నారు. మేజర్‌గా సమ్మర్ స్టోరేజి ట్యాంక్ నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. కుందూనది బ్రిడ్జికి అనుసంధానంగా రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ఆ స్థలాల యజమానులు కోర్టులు వెళ్లారన్నారు. నందమూరినగర్, వైఎస్ఆర్ నగర్ తెలుగుదేశం ప్రభుత్వ హయంలో చేపట్టామని గుర్తు చేశారు. అప్పట్లో అందరికి సహకారంతో అభివృద్ధికి కృషి చేశామన్నారు. కుడా ఏరియాలో ఇంటిస్థలాలను రెండు సెంట్లు ఇవ్వాలని చూస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అసైన్డ్ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో వివరాలు సేకరిస్తున్నారన్నారు.

# ఇస్కాలలో పశు ఆరోగ్య శిబిరం

**పాములపాడు,మేజర్ న్యూస్ :** ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాలతో రైతులకు ఎంతో ప్రయోజనకరం పశు వైద్యాధికారి భాస్కర్ అన్నారు. ఇస్కాలలో శుక్రవారం పశు వైద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు కోళ్లుకు నట్టల నివారణకు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. మినీ గోకులం ద్వారా గడ్డి పెంపకం ఇన్సూరెన్స్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు ప్రసన్న కరిముల్లా చాందిని భాస్కర్, రైతులు పాల్గొన్నారు.



# ఎర్రబంగారం .. తెల్లగైపోయింది..!!

(మొదటి పేజి తరువాయి)

కళ్లాలోనే మిర్చి ఆరవేసుకుని తెల్లకాయలు ఏరేసుకుంటూనే లబోదిబో మంటున్నారు. వ్యవసాయం చేసే రైతులు అప్పులు తర్చుకోవడానికి వలస కూలీలుగా మారుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ముఖ్యంగా కర్నూలు పశ్చిమప్రాంతం రైతులు రైతుకూలీలుగా మారి వలసబల్లు ఎక్కతున్నారు. మంచి నాణ్యత ఉంటేనే వ్యాపారులు మిరుప పంటవైపుకు చూస్తున్నారు. రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందంటారు.

**ఎన్నడూలేని నష్టాలు చూస్తున్నాం :** వార్షాకాలం మంచిగానే ఉందని మిరుప సాగు చేస్తే వేసుకున్న పంట మచ్చతెగులుతో మొత్తానికి ముంచే సిందంటున్నారు రైతాంగం.. వ్యవసాయ పంటల పై కాస్తా ఉన్న పొలాన్ని సాగు చేస్తే ఆసాములు అందించిన అప్పులు చెల్లించలేక వలసబాటలు తప్పడంలేదంటూన్నారు . ఎన్నడూ లేని విదంగా పంటలు దిగుబడులు రాకపోవడం ఓ కారణం అయితే ధరలు వెక్కిరించడం మరింత దారుణం.ఎన్నడూ లేని విదంగా నష్టాలు, కస్టాలు ఎదురయ్యాయి అంటున్నారు.

**పెట్టుబడులు రాకతో.. కదులుతున్న వలసబండ్లు :** వేసుకున్న పంటలు దిగుబడులు రాక కష్టానికి తగ్గ పలితం అందడపోవడంతో చేసుకున్న అప్పులు తీర్చడానికి కుటుంబాలకు కుటుంబాలు వలసబల్లు ఎక్కుతున్నాయి.. ఇదేమి ప్రభుత్వం కనీసం రైతులను రైతుకూలీలను ఆదుకోలేక పోతున్నాయి అంటూ దుమ్మెత్తిపోస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతం చేయడమే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

విద్యావిధానాలు క్షేత్రస్థాయిలో ఆచరణాత్మకంగా సత్ఫలితాలు సాధించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలు ఏ విధంగా బలోపేతము చేయాలనే అంశం పై చర్చించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల డేటా, ఆన్లైన్‌లో ఉన్నటువంటి ఎన్రోల్మెంట్ డేటాను ప్రత్యేక అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు వెరిఫై చేసి కలెక్టర్ ద్వారా తమకు పంపించాలన్నారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన మార్పులు చేర్పులపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. వారి అభిప్రాయాలను సమీకరించి ఒక సమగ్ర అధ్యయన నివేదిక రూపొందిస్తామని కమిషనర్ తెలిపారు.సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, కర్నూలు జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మండల స్పెషల్ అధికారులు, డీఈఓ శ్యామ్యూల్ పాల్, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “ప్రజాస్వామ్యానికి పునాది - మీ ఓటు”




**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యానికి పునాది లాంటిది ఓటు హక్కు అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ , కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు. శుక్రవారం కర్నూలు మెడికల్ కళాశాలలోజనవరి25 “జాతీయ ఓటరు దినోత్సవంను పురస్క రించుకొని ఓటు హక్కు పై విద్యార్థులకి అవగాహన కలిగించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పౌరులు అధిక సంఖ్యలో ఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన వారు అవుతారని ఆమె అన్నారు. విధిగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం విద్యార్థులతో ఓటరుప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సోమశేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణమోహన్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం-ఎంపీడీఓ.రాణెమ్మ

**-ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఓటు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ**


జాతీయ ఓటర్ దినోత్సవం సందర్బంగా ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్బంగా ఓటు యొక్క అవశ్యకత, ఓటు యొక్క విలువ, బాధ్యతయుతంగా వినియోగం,పై ఓటు ప్రాముఖ్యతను తెలుపుతు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎంపిడీఓమాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్యంలో ఐదు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఎన్నికలో ఓటు కీలక పాత్ర పోషిస్తుంది. ఓటు గెలుపు ఓటములనునిర్ణయించి శక్తికేవలంఓటుకు మాత్రమే ఉంటుందని, ప్రజాస్వామ్యంలో ప్రజలను, వ్యవస్థలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో, వ్యవస్థలు సక్రమంగా, పనిచేయాలన్న, ప్రజల మాన ప్రాణ రక్షణ విషయంలో లా అండ్ ఆర్డర్ పనిచేయాలన్న ఓటు ద్వారా ఎన్నుకునే ప్రభుత్వాలపై బాధ్యత పెంచి గుర్తు చేసేది ఓటు అని ఇటువంటి అమూల్యమైన ఓటును ప్రతి భారత పౌరుడు కలిగి ఉండాలని సూచించారు. ఓటు హక్కు కలిగివున్నా ప్రతి పౌరుడు ఎన్నికల సమయం లో వినియోగించుకోవాలని అప్పుడే ప్రశ్నించే అధికారం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్ర మంలో ఎంపీడీఓ. రాణెమ్మ,ఏఓ.శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ మంజుల, పంచాయ తీ కార్యదర్శి సునీల్ రాణి, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది,సంఘాల సర్పంచ్ హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎన్‌తాండా గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- బాల్య వివాహిత గ్రామంగా ఎస్.ఎన్‌తాండా
- డిఎస్పి రామాంజి నాయక్



ఎస్ఎన్ తాండా సర్పంచ్‌కి ప్రసంశ పత్రం అందజేస్తున్న డిఎస్పి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు తమ బాలికల భవిషత్‌ను, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బాల్యవివాహాలను నిర్మూంచి బాల్య వివాహ రహిత గ్రామంగా నిలిచిన సంజీవనగర్ తాండా గ్రామాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని డిఎస్పి రామాంజి నాయక్ అన్నారు. శుక్రవారం బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సంజీవనగర్ తాండాలో పోలీసు , ఐసిడిఎస్ శాఖల బాల్య వివాహ రహిత గ్రామంగా నిలిచినందుకు సర్పంచ్ నాగులునాయక్‌కు ప్రసంశపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఆడపిల్ల అంటనే నెత్తిమీద కుంపటిలో భావించి కొందరు తల్లిదండ్రులు ఆడపిల్లలకు వివాహ వయస్సు రాముందే బాల్య వివాహాలు చేస్తు వారి బంగారు భవిషత్‌ను నాశనం చేస్తున్నారని అన్నారు. ఆడపిల్ల అంటేనే అలుసుగా చూస్తు, బాధ్యత అంటూనే బానిసలుగా చేస్తు ఆడపిల్లలను ఎదగకుండా అణిచి వేస్తున్నారని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివిస్తు ఎదిగేలా తోడ్పాటును అందించాలన్నారు. మండలంలో 22 గ్రామాలు ఉండగా గత పది సంవత్సరాలుగా సంజీవనగర్ తాండా గ్రామస్తులు బాల్యవివాహాలను నిర్మూలించారని, ప్రభుత్వం గుర్తించి ఆ గ్రామానికి ప్రసంశపత్రాన్ని అందజేయడం జరిగిన్నారు. ఇలా ప్రతి గ్రామం కూడా బాల్యవివాహాలు లేని గ్రామాలుగా మారి తాండాను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్డి బాలునాయక్, ఎంపిటిసి, గ్రామ పెద్దలు, మహిళ పోలీసు, అంగన్‌వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాను అధికారంలోకి తెవడానికి సైనికులం అవుదాం



సమావేశంలో మాట్లాతున్న నాయకులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** స్థానిక సంస్థలు మొదలుకుని రాష్ట్రంలో మరోమారు జగనన్న ప్రభుత్వాన్ని తెచ్చుకునే వరకు ప్రతి ఒక్కరం సైనికుల్లా పోరాదాం అని ఎమ్మిగనూరు పట్టణ వైకాపా అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, నియోజకవర్గం ముంజన అద్యక్షులు నజీర్ అహమ్మద్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు శివప్రసాద్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త బుట్టారేణుక ఆదేశాలమేరకు 28వ వార్డులో కౌన్సిలర్ బజారి అద్యక్షతన సరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు వైకాపా అందించిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరించడం మన ముందున్న ప్రదాన కర్తవ్యం అయితే ఎనిమిది నెలలుగా కూటమి పాలకులు ప్రజలను మోసం చేస్తున్న విధానాలు ఎండగట్టడం కూడా ఓప్రచార హస్తంగా వాడుకుంటూ ముందుకు పోవాలన్నారు. గతంలో మాధిరి కాకుండా మన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు బరోసాగా నిలుస్తామన్న మాటిచ్చారు కావున మాట తప్పని మడమతిప్పని జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలి అంటే ఎమ్మిగనూరులో బుట్టా రేణుకమ్మ గెలుపుకు కంకుటిత దీక్షతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. 2029 ఎన్నికల్లో వైకాపా విజయానికి నాంది మపలకాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయక్,షరీఫ్, రామాంజినేయులు, ఆస్వామిరంగన్న, సోమేష్, నందవరం రంగయ్య, బికె రంగన్న, అయ్యన్న, వీరేష్, వెంకటేష్, తిరుమలేష్, దగ్గుపాటి వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# 350 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో

– ఎంఆర్‌పీ రేట్ల కంటే అధిక ధరలకు ఎరువులను అమ్మితే లైసెన్స్ రద్దు

– ఆత్మకూరు ఏడీఏ, మండల వ్యవసాయాధికారి



తనిఖీల్లో భాగంగా రైతులతో వ్యవసాయాధికారులు మాట్లాడుతున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఎరువుల దుకాణాలలో ఆత్మకూరు ఏడీఏ ఆంజనేయ, మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్‌లు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తదనంతరం వారు మాట్లాడుతూ వెలుగోడు మండలంలో 350 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ప్రస్తుతం రైతులు రబీలో వరి నాట్లు వేస్తున్నారని, అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువులను ఎంఆర్‌పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. యూరియాతో కలిపి ఇతర కాంప్లెక్స్‌లను కానీ, బయోలను కానీ కలిపి అమ్మకాలు జరపకూడదని, అట్టి సమస్యలు ఉంటే రైతులు వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకు రావాలని వారు కోరారు. ఈ తనిఖీల్లో భాగంగా దుర్గా భవాని ఫర్టిలైజర్స్, శ్రీనివాస కెమికల్, మనగ్రోమోర్ సెంటర్, వెలుగోడు సోసైటీ, విమల ఫర్టిలైజర్స్, తదితర ఎరువుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. రైతు సేవా కేంద్రంలో యూరియా స్టాక్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షిస్తే ప్రపంచాన్ని రక్షించినట్లే

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రపంచంలోని అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటడం సంరక్షించుకోవడం చేయాలని జాతీయ పర్యావరణ పరిరక్షణ నాయకులు యాగంటీశ్వరప్ప తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బొమ్మలసత్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సుకు సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి, కళాశాల బొటనీ లెక్చరర్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ శశికళ మాట్లాడుతూ చక్కగా విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేసేలా వివరించడం జరిగిందన్నారు. దస్తగిరి మాట్లాడుతూ ప్రేమ కోసం చంపడాలు, చావడాలు లాంటి వాటి గురించి మాత్రమే కాకుండా మొక్కల మీద ప్రేమతో రాజులను ఎదిరించి చనిపోయిన వారి గురించి మొక్కలు నాటడంలో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన వారి గురించి తెలుసుకోవాలన్నారు. యాగంటీశ్వరప్ప మాట్లాడుతూ ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణలో మొట్టమొదటగా ప్రపంచం లోనే అత్యున్నత నోబుల్ అవార్డు పొందిన కెన్యా దేశస్తురాలు వంగరి మత్తయి గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు ఒక్కొక్క మొక్క నాటడం ద్వారా దాన్ని పరిరక్షించడం ద్వారా లక్షలు విలువైన ఆరోగ్యకరమైన గాలి మనకు అందుతుందన్నారు.




మాట్లాడుతున్న యాగంటీశ్వరప్ప

# పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా....



కంగాటి శ్రీదేవమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** తనపై నమ్మకంతో, పత్తికొండ నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి అనుబంధ విభాగాలలోని యూత్ వింగ్ అధ్యక్షుడిగా తనను ఎంపిక చేసిన అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్.జగన్‌మోహన్ రెడ్డికి, పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు హృదయపూర్వక కృతజ్ఞతలు అని ఎస్.బోయినపల్లి గ్రామానికి చెందిన నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కర్నూలు నగరంలోని కంగాటి శ్రీదేవమ్మ స్వగృహానికి వెళ్ళి ఆమెకు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు రోజుల్లో వైయస్ఆర్‌సిపి వెల్దుర్తి మండలంలో బలమైన పార్టీగా మారేందకు తనవంతు కృషి చేస్తానని, మండలంలోని యువతను చైతన్యపరచి, జగనన్న చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పనుల గురించి వివరించి పార్టీ బలోపేతానికి కష్టపడుతానన్నారు. మండలంలో తిరిగి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు అహర్నిషలు పనిచేస్తానన్నారు. అందుకు మండల వైయస్ ఆర్‌సిపి పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తనకు సహాయసహకారాలు అందించాలని కోరారు.

# కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యం

## మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ రాజా నారాయణమూర్తి



టిడిపి సభ్యత్వ నమోదు చేయిస్తున్న రాజా నారాయణమూర్తి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, అభ్యున్నతికి, కష్ట కాలం లో అండగా నిలిచిన కార్య కర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యమని డోన్ మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రాజా నారా యణ మూర్తి అన్నారు. ప్యాపిలి పట్టణంలోని బీసి కాలనీ, మెయిన్ బజార్‌లలో శుక్రవారం రాజా నారాయణమూర్తి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బ్యాంక్ శీను, రాజా రవిలు పాల్గొన్నారు.

# బాలికల సర్వతో ముఖాభివృద్ధికి అందరూ కృషి చేయాలి




మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి

**ఉయ్యాలవాడ, మేజర్ న్యూస్ :** సమాజంలో బాలికలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పంచాయతీ కార్య దర్శి జయరామిరెడ్డి పిలుపునిచ్చారు. బాలికల దినోత్సవం సందర్భంగా బాలిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ బాలికల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు కొనసాగిస్తున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వం బేటీ పడావో.. బేటీ బచావో కార్యక్రమం ద్వారా వారి అభివృద్ధికి, ఆర్థికాభివృద్ధి కోసం తపాలా శాఖ ద్వారా సుకన్య సంవృద్ధి యోజనా పథకం ద్వారా వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ మేకల ఓబులేసు, 4 అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు గురులక్ష్మి, రాజేశ్వరమ్మ, కాశీంబీ, ఫక్రుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సౌదరదిన్నెలో ఉచిత పశువైద్య శిబిరం



టిడిపి సభ్యత్వ నమోదు చేయిస్తున్న రాజా నారాయణమూర్తి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని సౌదరదిన్నె గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని పశువైద్యాధికారి డాక్టర్ కృష్ణకుమార్ నిర్వహించారు. ఇందులో పశువుల పెంపకానికి సంబంధించిన సూచనలను, సలహాలను అందించారు. ఈ వైద్య శిబిరంలో సాదారణ చికిత్సలు 45, దూడల నట్టల నివారణ 26, గొర్రెలకు నట్ట నివారణ 161, బర్రెలు, ఎద్దులకు నట్టల నివారణకు సంబంధించి 25, బొబ్బ వ్యాధి టీకాలు 111, గర్భకోశ వ్యాధులు 6, తదితర పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసులను బహుమానంగా స్వీకరిస్తాం



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

- అక్రమ కేసులకు భయపడం
- ధర్నాలు చేస్తే పోలీసులతో కేసులా..!!
- ఎప్పటికి పాలన మీదికాదు..
- మా పాలన వస్తే ఇదేతీరు తప్పదు
- తమ్ముళ్లను తీవ్రంగా హెచ్చరించిన వైకాపా శ్రేణులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అధికారం ఉందికదా అని ఎన్ని అక్రమకేసులు పెట్టినా బహుమానంగా స్వీకరిస్తాం.. ఇలాంటి కేసులకు బయపడి ఇంట్లో కూర్చుంటామనుకోవడం ఇక్కడి కూటమి పాలకులది ఓ భ్రమగా నిలుస్తుందంటూ గుర్తుంచుకోండి పాలన ఎప్పటికీ మీ చేతుల్లో ఉండదు.. మాకు 2029లో అవకాశం రావడం తధ్యం ఆరోజు ఎవరినీ వదిలిపెట్టం అంటూ ఎమ్మిగనూరు నియోజకవర్గం వైకాపా నాయకులు నజీర్ అహమ్మద్, సునీల్‌కుమార్, నాగేశప్ప,ఎంపిపి కేశన్న,శివారెడ్డిగౌడు, కొమ్ము రాజశేఖర్ లు ఎమ్మిగనూరు కూటమి పాలకులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం లో వారు మాట్లాడుతూ పోలీస్ అధికారులను కులంతో దూషించడం జరగలేదు కాని పోలీస్ అధికారులను ఒత్తిడి చేసి వైకాపా నాయకులపై అక్రమకేసులు పెట్టించడం కూటమి నేతల కుట్రలో పోలీస్ అధికారులు బలికావద్దంటూ హితవు పలికారు. సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగిన రోజు జరిగిన మాజీ ఎమ్మెల్యే ఎర్రకోటపై ఓ సిఐ అధికారి మాటలకు నిరసన తెలిపే హక్కుకూడా వైకాపాకు లేదా.. అలా చేస్తే ముఖ్యమైన నాయకులపై ఎస్సి, ఎస్‌టి కేసులు అది ఓ పోలీస్ అధికారి పెట్టడం దారుణంగా ఉందన్నారు. ఆ అధికారిది కులం తెలని మేము ఎలా కులంతో దూషిస్తాం అని ఆధికారి తెలుసుకుంటే మంచిదన్నారు. నెల రోజుల క్రితం జరిగిన సంఘటనలో ఇప్పుడు కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కూటమి పాలన నేతల మాటలకు పోలీస్ అధికారులు ఎందుకు బలి అవుతారని సూచించారు. పాలన పరంగ ప్రజలకు అందించిన సూపర్‌సిక్స్ పథకాలు అమలు చెయ్యండి ప్రజల మననలు పొందండి కక్షలతో ఏమి సాదించలేరు.. మీరు అందిస్తున్న కేసులు మాత్రం మేము బహుమానంగి స్వీకరిస్తాం అన్నారు.. రానున్న రోజుల్లో ఇలాంటి కేసులు తిరిగి తీసుకునేందుకు కూడా కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. ఇలాంటి కేసులకు బయపడి ఇంట్లో కూర్చునే రకం.. రక్తం మాదికాదన్నారు. ఈ కార్యక్రమంలో వీరుపాక్షిరెడ్డి, పేట శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వైకాపా అనుబంద అధ్యక్షులకు సన్మానం**

వైకాపాలో పట్టణ, మండల, నియోజకవర్గ అనుబంద విభాగాల అధ్యక్షులకు మహిళా నాయకురాలు లతారెడ్డి పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఇందులో ఎమ్మిగనూరు పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేవప్పతో పాటు నందవరం మండల కన్వీనర్ శివారెడ్డిగౌడు, నియోజకవర్గం యువజన అధ్యక్షులు నజీర్ అహమ్మద్, లీగల్ విభాగం అధ్యక్షులు గురురాజరావుతో పాలు సోషల్ మీడియా విభాగం, జిల్లా చేనేత విభాగం, రైతు విభాగం జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమ్ము రాజశేఖర్ లను ఆమె సన్మానించారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ఎమ్మిగనూరులో వైకాపా జెండా మరోమారు ఎగరవేస్తాం, బుట్టారేణుక గెలుపుకై పోరాడతాం అన్నారు.

# బీవీ పై అసత్య ఆరోపణలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు మాజీ ఎంపీపీ హనుమంతు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** బీవీ మోహన్ రెడ్డి కుటుంబం నీతి నిజాయితీలకు నిలువుటద్దం వంటివారు అలాంటి కుటుంబానికి వారసుడైన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పై అసత్య ఆరోపణలు మాన కోవాలని టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ గాజులదిన్నె కురువ హనుమంతు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కొందరు బీవీ పై అసత్యఆరోపణలను ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. నామినేటెడ్ పదవులకు డబ్బులు తీసుకుంటున్నట్లు కొన్ని సామాజిక మాధ్యమాలలో రావడం బాధకరం అని ఆయన వివరించారు. కొంతమంది ఎమ్మెల్యే బీవీ ఎదుగు దలను ప్రజలలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి ఆధారాలు లేని అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. డబ్బులకు పదవులను అమ్ముకోవాల్సిన పరిస్థితి బీవీకి లేదన్నారు. ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవి తనకే ఇస్తానని గతంలో బీవీ తనకు హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. టీడీపీ పార్టీ ప్రారంభం నుంచి పార్టీలోనే ఉన్నామని 25 ఏళ్లు సర్పంచ్ గా ఐదేళ్లు ఎంపీపీగా పనిచేశామని రెండు సార్లు జెడ్పీటీసీకి పోటీ చేశానని కాంగ్రెస్ పార్టీ వారు జరిపిన బాంబు దాడిలో తన చేయికూడా పోయిందని చూపించారు. సీనియార్టీకి అవకాశాలు తప్పక వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ పదవి కురువలకు ఇస్తామని ఎమ్మెల్యే బీవీ గతంలోనే ప్రకటించారని అన్నారు. ఇకనైన ఓర్వలేని వారు బీవీ పై అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

## ఇంగళదహాల్ స్కూల్ కాంప్లెక్స్‌గా కొనసాగించాలి

విద్యా కమిషన్‌నుకు వనతి



**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ఇంగళదహాల్ ఉన్నత పాఠశాలకు తొలగించిన స్కూల్ కాంప్లేక్స్‌ను యథావిధిగా కొనసాగించాలని కర్నూల్‌లో శుక్రవారం రాష్ట విద్యా కమిషన్ సురేశ్,డిఈఓ శ్యామూల్‌లకు నాయకులు వినతిపత్రం ద్వార విన్నమించారు. కర్నూల్‌కు వచ్చిన రాష్ట్ర విద్యా కమిషన్‌ను ఇంగళదహాల్ సర్పంచ్ భర్త వెంకటరామిరెడ్డి,ఎంపిటిసి మల్లికార్జున, గ్రామ పెద్దలు శ్రీకాంత్‌రెడ్డి,పాఠశాల విద్యా కమిటి చైర్మన్ ఉరుకుంద తదితరులు కలిసి ఇంగళదహాల్ స్కూల్ కాంప్లేక్స్‌ను కొనసాగించాలన్నారు.విద్యా కమిషన్ సానుకూలంగా స్పందించి స్కూల్ కాంప్లేక్స్‌ను కొనసాగిస్తామని హామీ ఇచ్చారన్నారని వారు తెలిపారు. ఇంగళదహాళ్, ఎండిహళ్లి,పెద్దగోనేహాళ్ యూత్ సభ్యులు వీరేశ్,రాజు, శేఖర్,సుభాన్,హనుమంతు, పంపాపతి,మల్లికార్జున, మబ్రాహీం,శివ,నాగరాజుపాల్గొన్నారు.

## డ్రైవింగ్ సమయంలో భద్రత ముఖ్యం : ప్యాపిలి సిఐ



ప్రజలకు, వాహనదారులకు ర్యాలీతో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ద్విచక్రవాహనాలను డ్రైవింగ్ చేసే సమయంలో వాహనదారులు భద్రతపై కూడా ప్రత్యేక దృష్టిసారించాలని, ప్రతి ఒక్క ద్విచక్రవాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి సూచించారు. ద్విచక్రవాహనదారులకు వాహనం నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలంటూ హెల్మెట్ వాడకంపై శుక్రవారం ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్యాపిలి ఎస్సై మధుసూదన్, జలదుర్గం ఎస్సై నాగార్జున, రాచర్ల ఎస్సై లక్ష్మణరావులు వారి పోలీసు సిబ్బందితో కలిసి శుక్రవారం ప్యాపిలి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

## కందుల మద్దతు ధర కొనుగోలుకై రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** పత్తికొండ మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో కందులు ప్రభుత్వానికి అమ్ముదలచిన రైతులందరూ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రైతుసేవా కేంద్రాల్లో కొనుగోలు కొరకు రిజిస్ట్రేషన్ లో ప్రక్రియ జరుగుతుందన్నారు. రైతులందరూ వినియోగించుకోవాలని సుమారు ఒక క్వింటాల్ రూ. 7,550/-లు ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించిందన్నారు. మండలంలో అన్ని రైతు సేవాకేంద్రాల పరిధిలో ఖరీఫ్ కాలంలో 4,154 ఎకరాల పంట నమోదు చేయడం జరిగిందన్నారు. రైతు సేవ కేంద్ర సిబ్బంది రైతుకు తెలియజేయాలని సూచించారు.

## నంది బాలోత్సవంలో గురురాజ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ నందు జిల్లా స్థాయి నంది బాలోత్సవం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీలోని గురురాజ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో ఏకంగా 20 బహుమతులు సాధించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలిరెడ్డి తెలిపారు. ప్రతి విభాగంలో బహుమతులు సాధించారని అన్నారు. చిత్రలేఖనం, కార్టూన్ క్యాంపిటీషన్, శాస్త్రీయ నృత్య ప్రదర్శన, తెలుగు వకృత్వం, పద్య పఠనం, కవితా రచన, తదితర విభాగాలలో బహుమతులు సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల విజయానికి చక్కటి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందానికి షేక్షావలిరెడ్డి అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు శాంతిరాం విద్యార్థిని ఎంపిక



ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి సుబ్రహ్మణ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని వెంకటవైష్ణవి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈసందర్భంగా ఎంపికైన క్రీడాకారిని వెంకటవైష్ణవి మొదటి సంవత్సరం ఈసీఈ విభాగానికి చెందిన వైష్ణవి ఈనెల 25 నుంచి 27వరకు అనకాపల్లిలో జరిగే సీనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఎంపికైన క్రీడాకారినిని కళాశాల శివరాం అభినందించారు. విద్యార్థినిని అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు. విభాగాధిపతి శేషయ్య, పీడీ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పరిశీలన



న్యాక్ బృందంతో కళాశాల అధ్యాపకులు

**కోవెలకుంట్ల, మేజర్ న్యూస్ :** కోవెలకుంట్లలోని వాసవి బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం న్యాక్ బృందం పరిశీలించారు. ఈ బృందానికి కమిటీ సభ్యులుగా అచ్యూతోస్, రాఘవేంద్ర, రాజేష్‌సింగ్, ఈగలేలు కళాశాలకు వచ్చి రెండు రోజులుగా వివిధ విభాగాలను పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించడానికి ఏర్పాటైన న్యాక్ బృందం కళాశాలలోని సమస్యలను ప్రిన్సిపల్ వేణుగోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ బృందం కళాశాల పురోభివృద్ధికి ఇచ్చే గ్రేడ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బాలికల దినోత్సవం



బాలికలకు క్రీడలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత ఆధ్వర్యంలో బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే గాజులపల్లి జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం రమణమ్మ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు భవిష్యత్తు కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. లింగ వివక్షత లేని సమాజ సాధన కోసం ప్రతి బాలికకు విద్యా హక్కు కల్పించడం, బాల్య వివాహ రహిత సమాజం నిర్మించడం కోసం సంపూర్ణ స్త్రీ సాధికారత గురించి, చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాలను ఆపుదాం, బాలికలను రక్షిద్దామంటూ ప్రతిజ్ఞలు చేశారు. అనంతరం విద్యార్థులకు అంగన్‌వాడీ టీచర్లు కబడ్డీ, స్కిప్పింగ్ ఆటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్, పీఈటీ నాగరాజు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య పెళ్లి నిశ్చితార్థానికి..
# మండపం కరువు

- అభివృద్ధి పేరుతో కూల్చివేత..
- ఏళ్ళు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- మహానంది క్షేత్రమంటే అందరికీ చిన్న చూపే..!



భూమి పూజా కార్యక్రమాలు చేస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

**మహా శివరాత్రి పర్వదినం అనగానే ప్రతి భక్తుడికి ప్రప్రథమంగా గుర్తుకొచ్చేది పార్వతీ, పరమేశ్వరుల కళ్యాణం. గ్రామాల్లో వెలసిన చిన్న శివాలయాల నుంచి భారత దేశంలో విరాజిల్లుతున్న ప్రతి శైవ క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. స్వామివారి కళ్యాణ ముందు రోజున కళ్యాణ మహోత్సవం సందర్భంగా కైకర్యాలను నిర్వహించడం ఆనవాయితీ. ముందు రోజున ఎదురు కోళ్ళ సేవ అనంతరం గుండంపాడు, గుండుపాపలకు చెందిన పెళ్లి పెద్దలతో మహానంది క్షేత్రంలో నిశ్చితార్థ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాన్ని తికలించేందుకు భక్తులు ఆశక్తి చూపుతారు. జాగారం చేసుకుంటూ ఈ నిశ్చితార్థాన్ని తిలకిస్తారు.**

మహానంది, మేజర్‌న్యూస్



మహానంది క్షేత్రంలో నిశ్చితార్థ మండపాన్ని తొలగిస్తున్న అధికారులు (ఫైల్‌ఫోటో)

అభివృద్ధి పేరుతో ఉన్న నిశ్చితార్థ మండటపాన్ని కూల్చివేసి ఇప్పటికి రెండు సంవత్సరాలు అవుతోంది. ఆలయం చుట్టూ సుందరీకరణ పేరుతో 2023 సెప్టెంబరు నెలలో ఈ నిశ్చితార్థ మండపాన్ని కూల్చారు. హడావిడిగా తొలగించిన ఆ మండపానికి సంబంధించి ఆధునిక హంగులతో నిశ్చితార్థ మండ పాన్ని నిర్మించేందుకు 2024 ఫిబ్రవరి మాసంలో కంచికామకోటి పీఠాధిపతిచే భూమి పూజా కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇంత వరకు ఈ మండపం ఏలాంటి నిర్మాణాలకు ప్రాణం పోసుకోలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కూడా ఈ నిశ్చితార్థ మండపానికి మరోమారు భూమి పూజ చేశారు. అయినా ఇంత వరకు ఏలాంటి నిర్మాణం కాకపో వడంతో ప్రజలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తు న్నారు. ఈ ఏడాది కూడా శివయ్య పెళ్లికి నిశ్చితార్థ మండపం కరువాయనే అంటూ ప్రజలు తమ బాధను వెలిబుచ్చుతున్నారు. మహానంది క్షేత్రం అంటే దోచుకో దాచుకో అన్న చందంగానే ఉంది తప్ప అభివృద్ధి అడుగులకు ఆమడ దూరంలో ఉందంటూ విమర్శలు చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తానని మొదలు పెట్టిన పనులను అర్థంతరంగా ఆపేశారని, నంది సర్కిల్‌ను మాత్రమే పూర్తి చేసి ప్రాణ ప్రతిష్ట చేయకుండానే వదిలేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక చేసిన పనులు మేమేలా చేస్తామంటూ అధికారులు తెలుపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నారు. ఏది ఏమైనా మహానంది క్షేత్రం అనగానే ప్రజల ఓట్ల నుంచి గెలుపొందిన నాయకులకైనా, అధికారులకైనా చిన్న చూపేనంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. దీనికి తోడు మహానంది క్షేత్రానికి వచ్చే అధికారులు కూడా నాయకుల అండదండలతో వచ్చేవారే కావడంతో ఏలాం టి అభివృద్ధి చేయడం లేదంటూ ప్రజలతో పాటు భక్తులు సైతం విమర్శిస్తున్నారు. విమర్శలకు నెలవైన మహానంది క్షేత్రాన్ని ఇప్పటికైనా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు స్పందించి క్షేత్రాన్ని అభివృద్ధి వైపు నడపాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

## పట్టణంలోని వార్డుల్లో పలు అభివృద్ధి పనులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 35వ వార్డు సలీంనగర్, 14వ వార్డు సరస్వతి నగర్, 24,25వార్డు నౌమాన్ నగర్, 27వ వార్డు ఏబీఎన్ చర్చ్ ఆర్చ్ దగ్గర నూతన సీసీ రోడ్లకు, డ్రైనేజీ కా లువలు, మున్సిపాలిటీ వాటర్‌పైప్‌లైన్లకు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మా ట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభి వృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు.



రోడ్లకు కాల్వలకు భూమిపూజ చేస్తున్న మంత్రి ఫరూక్

గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు కాలువలు మంచినీటి వసతి లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆ సమస్యలను గమనించి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధికా రంలోకి వచ్చిన తరువాత సమస్యను పరిష్కరిస్తున్నారన్నారు. 25వ వార్డులో ఉన్న కుబ్రా మసీద్‌ను నూతన హంగులతో నిర్మించడానికి ప్రభుత్వం ఇటీవలే నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్ఎండి ఫయాజ్, చైర్‌పర్సన్, కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు , పంటమార్పిడి చాలా ముఖ్యం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రైతులు పంటలు వేసుకునే ముందు భూసార పరీఓలు చేయించుకుంటే తదుపరి సస్యరక్షణ చర్యలకు వీలు అవుతుందని విశ్రాంత వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ జయచంద్ర, శిక్షణాఅధికిరిణి శీరిషాలు సూచించారు. శుక్రవారం కృషివిజ్ఞాన కేంద్రంలో ఎరువుల దుకాణాల యాజయాన్యాలకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెవికే ద్వార రైతులకు భూసార పరీఓలు నిర్వహించడం జరుగుతుంది కావున రైతులకు అనుకూల పంటలు వేసుకునేందుకు వెసులుబాటు అవుతుందన్న విషయాన్ని తెలపాలన్నారు. అద్వారనే పంటలకు ఎలాంటి మందులు అవసరం అవుతాయన్న విషయాలు తెలుస్తాయని వివరించారు. అంతేకాక పంటమార్పిడి చాలా ముఖ్యంఅనేది ప్రతి రైతు తెలుసుకునే పంట పొలాల్లో పంటలను ఏటమార్పిడి చేపట్టాని దిగుబడులు ఆబట్టడానికి ఇది ముఖ్యంగా భావించాలన్నారు.



శిక్షణ ఇస్తున్న దృష్యం

### గీత కులాలకు 10 శాతం
## మద్యం షాపుల టెండర్లు



కలెక్టరేట్‌లో మద్యం షాపుల టెండర్స్‌ను వేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 10శాతం మద్యం షాపులను గీత కులాల వారికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది దానిలో భాగంగా రాష్ట్రంలో 335 షాపులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా జిఓ ఎంఎస్ నెం.13 ప్రకారం నంద్యాల జిల్లాలో గౌడ్ ఉప కులానికి 3, ఈడిగ ఉపకులానికి 7, గౌడ ఉప కులానికి 1 మొత్తం జిల్లాకు 11 కేటాయించడం జరిగింది. యూనిట్ల వారీగా ఉప కులాల వారికి రిజర్వుడు మద్యం షాపులను కేటాయించడం కోసం డ్రా తీయడం జరిగిందని డీఆర్వో రామునాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, ముస్తాక్ అహమ్మద్, కృష్ణమూర్తిలు తెలిపారు. ఈ డ్రాను డీఆర్వో, జిల్లా ప్రొహిబిషన్,బీసీ సంక్షేమ అధికారి, గీత కులాల వారి సమక్షంలో షాప్ ఏయూనిట్‌లో ఏ ఉపకులానికి వస్తుందో తీసి మాపింగ్ చేయడం జరిగిందన్నా.

## కుష్టువ్యాధిని ఆరంభంలోనే అంతం చేద్దాం..

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** కుష్టువ్యాధిని ఆరంభంలోనే గుర్తించి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని సిహెచ్ఓ హసినాబీ అన్నారు. ఈనెల 20వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు జాతీయ కుష్టు నిర్మూళన, కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్య క్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగా శుక్రవారం వెల్దుర్తి గ్రామ సచివాలయం-3 పరిధిలో కుష్టు వ్యాధి నిర్మూళన కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి వ్యాపిస్తే లక్షణాలు చర్మపై స్పర్శలేని రాగి రంగు గల మచ్చలు, మరియు చర్మం పొడిగా ఉండటం, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, చెవులపై బొడిపెలు, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, అరచేతులు, అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం, తెలియకుండానే చేతులు, కాళ్ళలో బొబ్బలు రావడం, చేతి, కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు లేక జోములు కలిగి ఉండటం, కాళ్ళకు చెప్పులు జారిపోవడం, చల్లని, వేడి వస్తువులు స్పర్శ తెలియకపోవడం, పాదాలు, మడిమలు వాపు ఉండటం వంటి లక్షణాలు ఉన్న ఎడల మీ ఇంటి వద్దకు ఆరోగ్య కార్యకర్తలు సర్వే చేయడానికి వచ్చినప్పుడు చూపించుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సర్వజన వైద్యశాల, ఆరోగ్య కార్యకర్త వద్దయండిటి మందులను ఉచితంగా పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గోవిందమ్మ, ఆశవర్కర్లు అనీత, మునెమ్మ, సులోచనమ్మ, విజయమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశావర్కర్లు

సూర్య

శనివారం | 25 జనవరి 2025

# డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి- సీఐ, ఆర్టీవో



ర్యాలీ నిర్వహిస్తున్న డ్రైవర్లు, ఆర్టీవో సిబ్బంది

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** వాహన డ్రైవర్లు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఆదోని ఆర్డీవో మహమ్మద్ అవిష్ గోనెగండ్ల సీఐ గంగాధర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా సేఫ్టి డ్రైవర్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక స్టేట్ బ్యాంకు నుంచి నీలకంఠేశ్వర దేవాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆర్టీవో మహమ్మద్ అవిష్, సీఐ గంగాధర్ మాట్లాడుతూ రోడ్ల భద్రతా నియమాలను ప్రతి డ్రైవర్ పాటించాలన్నారు. వాహన దారులు వాహన లైసెన్స్, యూనిఫామ్. ఇతర సంబందిత పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అధికస్పీడ్, పరిమితికిమించి ప్రజలన వాహనాలలో ఎక్కించుకోరాదన్నారు. వాహనాలకు వాడే వైట్ లెడ్ లైట్లను వాడరాదని కోరారు. వీటివల్ల ఎదుటి వ్యక్తికి ఇబ్బంది కలిగి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వారు తెలిపారు. డ్రైవర్లు అధిక ఒత్తిడికి గురికారాదని కోరారు. డ్రైవింగ్ నిబంధనలను ఉల్లఘించిన వారిపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్య క్రమంలో సౌత్ ఇండియా డ్రైవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అన్వర్ బాషా, సంఘంనాయకులు ఇషాక్, రాఘవేంద్ర. ఇజాజ్, మహమ్మద్, సుబ్రమణ్యం, నాయకులు పాల్గొన్నారు.



డ్రైవర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ గంగాధర్

**ఏకగ్రీవంగా గోనెగండ్ల మండల సేఫ్టీ డ్రైవర్స్ అసోషియేషన్ కార్యవర్గం:** మండల అధ్యక్షుడిగా బుట్టా ప్రకాష్ ఉపాధ్యక్షుడిగా ఎస్. ఖాజాబాద్రీ, కార్యదర్శిగా మస్తాన్వలి, సహాయ కార్యదర్శిగా వలి, కోశాధికారిగా మోపిన్ కార్యవర్గ సభ్యులుగా గజేంద్ర, చంద్ర శేఖర్,సుంకన్న ,ఉత్తేజ్ ,వలి ,శేక్షవాలి ఎన్నికయ్యారు.

# అరికెరలో ఫీల్డ్ అసిస్టెంట్ దారుణ హత్య..

**ఆలూరు, మేజర్ న్యూస్ :** ఆలూరు మండలంలోని అరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కురువ బండారి ఈరన్న ను అదే గ్రామానికి చెందిన దబ్బల గాదిలింగ, గోవర్ధన్, రామదాసు,గోపిలు గ్రామంలో మరికొంత మంది టీడీపీ నాయకుల ప్రోద్భలంతో కళ్ళలోకి కారం చల్లి వేట కొడవళ్ళతో నరికి చంపినట్లు భార్య నాగవేణి,కుటుంబ సభ్యులు తెలిపారు.శుక్రవారం మృతుడు బండారి ఈరన్న కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బండారి ఈరన్న గత ఐదు ఏళ్ళు నుండి ఉపాధి కూలీల సహకారంతో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు.అయితే టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ పార్టీకి చెందిన వ్యక్తులు ఫీల్డ్ అసిస్టెంట్ కావాలని నీవు రాజీనామా చేయా లని గ్రామనికి చెందిన బోయదబ్బల గాదిలింగ,గోవర్ధన్, రామ దాసు, గోపిలు పలుమార్లు ఇంటికి వచ్చి బెదిరించారని అయితే పెద్ద మనుషుల పంచాయతీ లో ఈ నెలాఖరుకు ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేస్తానని మృతుడు చెప్పారని తెలిపారు.అయితే శుక్రవారం ఉపాధి పని కొలతలు తీసుకోవడానికి ఇంటినుండి పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్తుండగా కురువల్లి దారిలో బైక్ పై వస్తున్న బండారి ఈరన్న ను నలుగురు వ్యక్తులు కళ్ళలోకి కారం చల్లి వేట కొడవళ్ళతో దారుణంగా హత్య చేసినట్లు తెలిపారు. ఫీల్డ్ ఆసిస్టెంట్ హత్య వార్త విన్న ఎమ్మెల్యే విరుపాక్షి ఘటనా స్థలానికి చేరుకొని ఇటువంటి హత్యలు టీడీపి నాయకులకు తగదని ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు హత్య చేయడం దారుణమన్నారు. అయితే మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు డిఎస్పి వెంకట రామయ్య తెలిపారు. సంఘటనా స్థలాన్ని సి.ఐ. వెంకటా చలపతి,ఎస్సై దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించి జాగిలాలను పిలిపించారు.

**మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు.. డీఎస్పి వెంకట రామయ్య.. :** మృతి చెందిన బండారి ఈరన్న కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదు చేస్తామని అలాగే కర్నూల్ నుండి ప్రత్యేక టీమ్ ను పిలిపించి గాలిస్తున్నట్లు తెలిపారు.నిందితు లు ఎవరైనా వదలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. అలాగే గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మృతుడికి భార్య నాగవేణి తో పాటు ముగ్గురు కూతుర్లు, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిసింది.కుటుంబానికి పెద్ద దిక్కు అయిన ఈరన్న మృతి చెందడంతో తమకు దిక్కు ఎవరని భార్య,తల్లి రోధించారు.



మాట్లాడుతున్న డిఎస్పి వెంకట రామయ్య

**ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న ను చంపడం దారుణం.. శశికళ కృష్ణ మోహన్ :** అరికెర గ్రామంలో పార్టీలకు అతీతంగా ఉండే బండారి ఈరన్న అను వ్యక్తిని వేటకొడవళ్ళతో హత్య చేయడం దారుణమని అటువంటి వారిని వెంటనే అరెస్టు చేసి శిక్ష వేయాలని కురువ సంఘం నాయకురాలు శశికళ కృష్ణ మోహన్ పోలీసులను కోరారు. ఎటువంటి ఫ్యాక్షన్ లేని ఈరన్న ను కేవలం ఫీల్డ్ అసిస్టెంట్ పదవి కోసం హత్య చేయడం ఏమిటని దీనికి టీడీపీ నాయకులు ప్రోత్సాహం అందించడం తగదని నిందితులు వారికి సహకరించిన వారిపై కేసు నమోదు చేయాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.



మాట్లాడుతున్న శశికళ కృష్ణ మోహన్

# దొర్నిపాడు జెడ్‌పిహెచ్ స్కూల్‌లో ఘనంగా బాలికల దినోత్సవం



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ, ఉపాధ్యాయురాలు జయలక్ష్మి

**దొర్నిపాడుమేజర్, న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపవైజర్ ప్రభావతమ్మ మాట్లాడుతూ బాలికలకు ఈరోజు ప్రత్యేక జనవరి 24వ తేదీన 1966న ఇందిరాగాంధీ భారతదేశ మొదటి మహిళా ప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజు అని ఈ రోజు చరిత్రలో నిలిచిపోయే రోజు కావడం విశేషమని ఆమె అన్నారు. ఆడ పిల్లలంటే భారం కాదు ఆడపిల్ల అంటే అదృష్టంగా భావించాలని అమ్మాయిలకు, అబ్బాయిలకు సమాన హక్కులు కల్పించాలని ఆమె అన్నారు. అలాగే బాలికలపై వివక్షతను తొలగించాలని లింగ సమానత్వాన్ని ప్రోత్సహించాలని ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టాలని ఆమె సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళా శిషు అభివృద్ధి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం 2008లో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించిందని ఆడ పిల్లలు అసమానతలు గురించి సమాజంలో మనం ఎలా ఉండాలని కిశోర బాలికలకు వివరించారు. అనంతరం కిశోర బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ, ఉపాధ్యాయురాలు జయలక్ష్మి, అంగన్‌వాడి టీచర్స్, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలం లోని శెట్టివీడు గ్రామంలో మండల పశువైద్యాధికారి సాయిబాబా,నేలంపాడులో వైద్యాధికారులు రవీంద్రారెడ్డి,దీపాకుమారిల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా వైద్యులు పశువులకు, గొర్రెలకు,మేకలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందు లను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో శెట్టివీడు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, వివిఎల్ఓమురళి,ఏహెచ్ఏలు,రైతులు పాల్గొన్నారు.



# చనుగొండ్లలో భూముల రీ సర్వే పరిశీలన



భూములను పరిశీలిస్తున్న తహసిల్దార్ రామాంజనేయులు

**గూడూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చనుగొండ్ల గ్రామంలో చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం తహసిల్దార్ రామాంజనేయులు పరిశీలించారు. రైతులందరూ ముందుకు వచ్చి భూముల రీ సర్వేకు సహకరిస్తున్నారు. సర్వే పూర్తి అయితే ఆ భూములకు సంబంధించి పూర్తి హక్కులు రైతులకు చెందుతాయన్నారు. ప్రతి రైతు రెవెన్యూ అధికారులకు సహకరించి రీ సర్వేకు సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. ఆయనతో పాటు డిప్యూటీ తహసిల్దార్ లోకేశ్వర్ రెడ్డి, రైతులు ఉన్నారు.

# క్రికెట్ పోటీలు ప్రారంభం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని బుగ్గ రస్తాలో గల క్రీడా మైదానంలో తాలుకా స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఈ పోటీలను టిడిపి నాయకులు ఆలంసాగారి మౌళాలి,హనీఫ్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహకులు రఫీ,ఆల్తాఫ్‌లు మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలుకా పరధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన 28 జట్లు పాల్గొంటున్నాయన్నారు.ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి రూ 20 వేలు టిడిపి నాయకులు ఆలంసాగారి హనీఫ్,రెండవ బహుమతి రూ.10 వేలు తౌఫీద్,పెయింటర్ ముస్తాక్‌లు,మూడవ బహుమతి రూ5వేలు సలీంలు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో పీడీ దాదాపీర్, టిడిపి నాయకులు విద్యా కమిటీ చైర్మన్ జల్సా గౌస్,గఫార్,జిలేబి షరీఫ్, షఫి,అబ్దుల్లా,దాతలు సోహెల్,మాధవి సప్లయర్స్ సుబ్బన్న,గాడి దాదాపీర్ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

## ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పీఎం ఇంటర్ షిప్ ప్రోగ్రాం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్ షిప్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహబూబ్‌ఖాన్ తెలిపారు.ఈ సందర్భంగాఆయన శుక్రవారం మాట్లాడుతూఇంటర్ షిప్ కార్యక్రమంలో ద్వారా భారతదేశంలోని అగ్రసేని కంపెనీలలో 12 నెలల పరిశ్రమల అనుభవం ఉంటుంద న్నారు. అలాగే భారత ప్రభుత్వం ద్వారా నెలవారి సహాయం రూ.4500, మరియు పరిశ్రమల ద్వారా రూ.500 వస్తుందన్నారు. సంఘటనల కోసం 6000 రూపాయల వన్ టైం గ్రాంట్ ఉంటుందన్నారు. అలాగే భారత ప్రభుత్వం ద్వారా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన కింద ప్రతి ఇంటర్న్‌కు భీమా కవరేజ్ ఉంటుంద న్నారు. ఈనెల 10న రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని 26వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

# పోలీసులకు పదోన్నతులతోనే గుర్తింపు, ఉత్సాహం

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్**

**9 మంది ఎఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతులు..**

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** రాయలసీమ రేంజ్‌లోని ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన 9 మంది ఎఎస్సైలకు,ఎస్సైలుగా పదోన్నతులు రావడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో పదోన్నతులు పొందిన ఎస్సైలు కర్నూలు రేంజ్ డిఐజి ని మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతులు రావడం అభినందనీయమని, మిగిలిన సర్వీసును కూడా రిమార్కు లేకుండా పూర్తి చేయాలని , విధులలో మంచి ప్రతిభ కనబరచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్సైలకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ సూచించారు. వీరందరూ 1991 బ్యాచ్ కు చెందిన వారు.ఈ కార్యక్రమంలో డిఐజి మేనేజర్ విజయరాజు ఉన్నారు.



ప్రమోషన్ వచ్చిన ఏఎస్సైలతో కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్

# పాడి,పరిశ్రమ అభివృద్ధి కోసమే పశు ఆరోగ్య శిబిరాలు



పశువైద్య శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** పశువుల సంరక్షణ కోసం, పాడి పరిశ్రమ అభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం పశు ఆరోగ్య శిబిరాలను గ్రామాలలో ఏర్పాటు కార్యక్రమాన్ని తీసుకొని వచ్చిందని టీడీపీ నాయకులు, గ్రామ సర్పంచ్ గోవిందు అన్నారు. శుక్రవారం మండల పరిధిలో ని భాస్కరాపురం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని జేవీవో, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ నవీన్‌కుమార్, పశువైద్య సహాయకురాలు నాగలక్ష్మిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశు సంరక్షణ కోసం గోకులాలను, పశు గ్రాస క్షేత్రాలను తీసుకు రావడం జరిగిందని అన్నారు. పశువైద్య సిబ్బంది లింగేశ్వరుడు, నవీన్‌కుమార్‌లు మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువులకు లింగ నిర్ధారణ వీర్యం ద్వారా ఆడ దూడలు పుట్టే యద సూదులు మాత్రమే వాడాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అటెండర్ సుమన్, పశు రైతుల పోషకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలనే లక్ష్యంతో ..

పోలీసుల బైక్ ర్యాలీ



ప్రజలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలనే లక్ష్యంతో ద్విచక్ర వాహనం నడిపే ప్రతీ ఒక్కరు హెల్మెట్‌ధరించాలని కోరుతూఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు మరియు యువకులతో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని పాములపాడు బస్టాండు నుండి పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ బాబు మాట్లాడుతూ ఇంటి నుండి బయలుదేరే సమయంలో తమకంటూ ఒక కుటుంబం ఉందని గుర్తుచేసుకొని హెల్మెంట్ ధరించాలన్నారు చిన్నచిన్న ప్రమాదాలు జరిగినప్పుడు తలకు గాయాలై ప్రాణాలు పోయిన సందర్భాలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామేశ్వరయ్య రమణ, సిబ్బంది రసూల్, ఖాజా, టవేశ్వరుడు, మౌలాలి ప్రజలు పాల్గొన్నారు.

# బాలికలు నైపుణ్యాలను పెంచుకోవాలి : డాక్టర్ ప్రత్యూష



గూడూరులో విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ ప్రత్యూష

**గూడూరు మేజర్ న్యూస్ :** బాలికలు తమ జీవన విధానం పట్ల అప్రమత్తంగా ఉండి నైపుణ్యాలను పెంచుకోవాలని డాక్టర్ ప్రత్యూష పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల స్కూల్లో శుక్రవారం జాతీయ బాలకల దినోత్సవాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలికలకు అవసరమైన ఆదరణ సహాయ సహకారాలను అందించాలన్నారు. బాలికలను బతకనిద్దాం, చదువునిద్దాం, ఎదగనిద్దాం, భేటీ పడావో బేటి బచావో అనే నినాదంతో పాటు బాలికల భవిష్యత్తు,పోష కాహారం, భద్రత,లింగ వివక్ష లేకుండా చూడాలన్నారు. బాలికల పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతతో మెలగి రక్షించుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత పీఎం ఇంటర్న్ షిప్‌ను సద్వినియోగం చేరుకోవాలి

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువత పీఎం ఇంటర్న్ షిప్ ను సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం బేతంచర్ల పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బందితో పీఎం ఇంటర్న్ షిప్ కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. 21 నుంచి 24 సంవత్సరాల లోపు పది, ఇంటర్ ,ఐటీఐ, డిప్లమా, డిగ్రీ,బిటెక్ చదివిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులై ఉండకూడదు. ఏడాదికిరూ. 8 లక్షల మించి కుటుంబ ఆదాయం ఉండకూడదని నిబంధనను తెలిపారు. ఇందులో జాయిన్ అయిన ప్రతి ఒక్కరికి వన్ టైం గ్రాంట్ కింద రూ. 6వేలు , ప్రతినెల స్టైఫండ్ రూ. 5వేలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు https://pminternship.mca.gov.in/login రిజిస్టర్ నమోదు చేసుకోవాలని కోరారు.

# వరి క్రయవిక్రయాలకు సుముఖత



మార్కెట్లో వరి విక్రయాలపై చర్చిస్తున్న అధికారులు మిల్లర్లు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కర్నూలు వ్యవసాయ మార్కెట్లో వద్ద క్రయవిక్రయాలకు మిల్లర్లు సుమఖత వ్యక్తం చేశారు. శుక్రవారం కర్నూలు మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెటింగ్ కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సి. రామాంజనేయులు మరియు యార్డు కార్యదర్శి జయలక్ష్మి వారి అధ్యక్షతన కర్నూలు రైస్‌మిల్లర్లు వారితో సమావేశము నిర్వహించారు. ఈ సమావేశము నందు కర్నూలు మార్కెట్ యార్డు నందు వద్దు పంట ఉత్పతుల క్రయవిక్రయాలు ప్రారంభించుటకి మిలర్లు, వ్యాపారులు సుముకత వ్యక్తం చేయటం జరిగినదని యార్డు కార్యదర్శి జయలక్ష్మి పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన తెలుగు ఎస్ ఈ



ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం



ఎమ్మెల్యేకు చిత్రపటాన్ని పాస్టర్ రెవరెండ్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాకు కొత్తగా వచ్చిన తెలుగంగ ఎస్ ఈ శివప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆళ్లగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆమెను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. **ఎమ్మెల్యేను కలిసిన పాస్టర్ రెవరెండ్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని సి ఎస్ ఐ చర్చ్ కి నూతనంగా వచ్చిన ఫాస్టర్ రెవరెండ్ జి. టైటస్ బాబు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చిత్రపటన్ని అందించడం జరిగింది.

# జాతీయ క్రీడలకు జిల్లా క్రీడాకారులు




**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** ఈనెల 28 నుంచి ఫిబ్రవరి వరకు ఉత్తరాఖండ్లో జరగబోయే 38వ జాతీయ బీచ్ హ్యాండ్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు కార్యదర్శి రుద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో జాతీయ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు,న్యాయవాది శ్రీధర్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు గ్రామస్థాయి నుంచి జాతీయ క్రీడలకు ఎంపిక కావడం శుభపరిణామం అన్నారు. జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీలలో జిల్లా క్రీడాకారులు పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.

# ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం

**బాలికల ఆత్మ గౌరవంపై వక్తృత్వపు పోటీలు**

**అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్న బాలికలు**




జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ బాలిక దినోత్సవం ప్రారంభిస్తున్న ఐఎంఏ నంద్యాల మహిళా వైద్యులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన రావు,రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య ,నంద్యాల ఐఎంఏ పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి,ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద,డాక్టర్ సుసుమ,విజయ్ కుమారి, రామకృష్ణ విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రగతి అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికల ఆత్మగౌరవంపై ఆంగ్లంలో, తెలుగులో నిర్వహించిన వక్తృత్వపు పోటీలలో నంద్యాల పట్టణం, పరిసర ప్రాంతాల నుండి 170 మంది హై స్కూల్ బాలికలు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న బాలికలు అందరికీ ప్రశంస పత్రాలు అందజేశారు. వక్తృత్వ పోటీల న్యాయ నిర్ణేతలుగా నరేష్ బాబు, శేష ఫణి ,నరేంద్ర ,ప్రేమ్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహిళా వైద్యులు అరిఫా భాను, నాగరేఖ, పెసల సునీత, రాధిక, శిల్పా,ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, కోశాధికారి సురేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు విద్యను ప్రోత్సహించాలి.. ఎంపీడీవో

- చట్టాలపై బాలికలు అవగాహన పెంచుకోవాలి



మిడుతూరులో జాతీయ బాలిక దినోత్సవం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిదుదల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారుబాలికలకు విద్యను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో దశరథ రామయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కడుమూరు జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ముందుగా బాలికలతో ర్యాలీ నిర్వహించి స్థానిక మిదుతూరు సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేసే బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దామంటూ ప్రతిజ్ఞ చేయించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు వంట ఆచారాలు అరికట్టడమే సమాజాభివృద్ధికి మార్గం సుగమం చేయడమే బాలిక దినోత్సవ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుతం సమాజంలో బాలికలకు ప్రభుత్వం కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి బాలికకు విద్య ఆరోగ్యం సంరక్షణ పోషణ అవసరం అన్నారు. కిశోర బాలికలకు చైతన్యం కలిగించాలని ఉద్దేశంతో పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కిశోర వికాసం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆటలు పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందించివారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో దశరథరామయ్య,ఈవో ఆర్ డి సంజన్న , మిడుతూరు ఎస్సై ఓబులేసు ,వెలుగు ఏపీఎం సుబ్బయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక వరలక్ష్మి , పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మూర్తి , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి తిరుపతి , వైద్యాధికారిణి సాయి సుధా, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా కానిస్టేబుల్స్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసుయంత్రాంగం అందించిన సహకారం మరువలేనిది

**-జిల్లాఎస్పీ జి.బిందుమాధవ్ -బదిలీ పై వెళుతున్న జిల్లా ఎస్పీకి ఆత్మీయ వీడ్కోలు.**

**-జిల్లా ఎస్పీ ని పూలమాలతో సత్కరించి, శాలువతో సన్మానం చేసిన కర్నూల్ రేంజర్ డిఐజి, ఎస్పీలు, పోలీసు అధికారులు**



**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్:** కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీ పై వెళ్తున్న కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కి కర్నూలు రాగ మయూరి రిసార్ట్ లో కర్నూలు జిల్లా పోలీసు అధికారులు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. కర్నూల్ జిల్లా ఎస్పీ దంపతులను కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ శాలువ, పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో, విధి నిర్వహణలో జిల్లా పోలీసుయంత్రాంగం అందించిన సహకా రం మరువలేనిదని కర్నూల్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా , అన్నమయ్య జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, కడప జిల్లా ఎస్పీ ఈ జి. అశోక్ కుమార్, జాయింట్ కలెక్టర్ బి .నవ్య, ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, విజిలెన్స్ ,ఎన్ఫోర్స్మెంట్ ప్రాంతీయ అధికారి చౌడేశ్వరి, హెూం గార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు ఉన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలో ర్యాలీ ని నిర్వహించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలికా సంరక్షణ ఎంతో ముఖ్యమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. బాలికలను సంరక్షించడంతోపాటు అన్ని రంగాలలో వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, వెలుగు ఎపిఎం శ్రీనివాసులు, ఎంపిడిఒ రమణ, సబ్ ఇన్స్‌పెక్టర్ దుగ్గిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం | 25 జనవరి 2025

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా నిర్వహిస్తాం




మాట్లాడుతున్న మహానంది దేవస్థానం ఈవో

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రం లో ఫిబ్రవరి 24 నుంచి 1వ తేదీ వరకు మహా శివ రాత్రి పంచాహ్నిక బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఆహ్లాదకర వాతావరణంలో దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ ఐదు రోజుల పాటు ఆర్జిత సేవలను, అభిషేకాలను రద్దు చేస్తున్నామని అన్నారు. మహా శివరాత్రి లింగోద్భవ సమయంలో భక్తులకు లింగోద్భవ దర్శనం కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి పల్లికి సేవలతో పాటు జాగారం రోజు రాత్రి తెల్లవారితే మహా శివరాత్రి అనగా అర్థరాత్రి లింగోద్భవ పూజలు, స్వామివార్లకు కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లను వృద్ధులకు, వికలాంగులకు, గర్భవతులకు, చిన్న పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. క్యూలో ఉన్న భక్తులకు పాలు, బిస్కెట్లు, మజ్జిగ దాతల సహకారంతో అందించడం జరుగుతుందని అన్నారు. గత ఏడాది ఉన్న లోటుపాట్లను ఈ ఏడాది లేకుండా ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. విద్యుత్ అలంకరణలు, విద్యుత్ దీపాలను అధికంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందుకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో ఆర్డీవో కార్యాలయంలో ఈనెల 30 లేదా 31వ తేదీన కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఈవో మధు, వేదపండితులు రవిశంకర అవధాని, ప్రధానార్చకులు అర్జున శర్మ, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# రీసర్వే పనులు పగడ్బందీగా నిర్వహించాలి..సబ్ కలెక్టర్



గోనెగండ్ల లో భూ సర్వే రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గ్రామాలలో చేపట్టే రిసర్వే పనులు అధికారులు పగడ్బందీగా చేపట్టాలని ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. గోనెగండ్ల మండలం రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు గా ఎన్నికైనందున శుక్రవారం రీసర్వేకు సంబందించిన అంశాలపై ఆయన అధికారులతో చర్చించారు. గ్రామంలోని రీసర్వే జరుగుతున్న పొలాల దగ్గరకు వెళ్లి పరిశీలించారు. రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉం డి సర్వే పనులకు సహకరించాలని కోరారు. భూసమస్యలు ఈ సర్వేతో పూర్తిగా తొలగిపోతాయన్నారు. నిర్దేశించిన సమయానికి సర్వే పనులు పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి ఆదేశించారు. సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రీసర్వే చేసిన విస్తీర్ణం, కొలతలు, సరిహద్దురాళ్లు, ఏర్పాటు చేస్తామని వివరించారు. రైతులు ఈ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, శిరిషా, అబ్దుల్హామీద్, సిబ్బంది పాల్గొన్నారు.

# వలసలు వెళ్తున్న గ్రామాలు



వలసపోతున్న రైతులు, రైతు కూలీలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలో పలు గ్రామాల ప్రజలు, రైతులు, రైతు కూలీలు పొట్టచేత పట్టుకొని ఇతర ప్రాంతాలకు వందలాదిమంది పదుల సంఖ్యలో వాహనాలలో వలసబాట పట్టడంతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు ప్రతి సంవత్సరం ఈ మండలాల్లోని గ్రామాలలోని రైతులు, రైతు కూలీలు పెద్దఎత్తున ఉపాధి కోసం మిరప పంట తెంచే కూలీలుగా వలస పోతుంటారు. ముఖ్యంగా వెల్దుర్తి మండలంలోని కొన్ని గ్రామాలకు సాగు, త్రాగునీరు వసతులు సరిగ్గా లేకపోవడంతో రైతులు, రైతు కూలీలు దశాబ్దాలుగా గుంటూరు, విజయవాడలో మిరప పంటల్లో కూలీలుగా వలసపోతున్న విషయం అందరికీ తెలిసిందే. రాయలసీమ రైతుల ప్రతి పంట పొలానికి సాగునీరు అందించాలని లేకపోతే ప్రతి రైతుకు నెలనెల కనీసం ఐదు వేల రూపాయల పించన్ ఇవ్వాలని రైతులు వేడుకుంటున్నారు. ఇకనైనా నాయకులు, అధికారులు స్పందించాలని, వలస పోవడంతో అక్కడ అనేక కష్టాలు పడుతున్నామని ప్రమాదాలకు గురౌతున్నామని రైతులు, రైతుకూలీలు వాపోయారు. రైతులకు పింఛన్ ఇచ్చి వలసలను ఆపాలని, నదుల అనుసందానం చేసి సాగు, త్రాగునీటిని రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, ప్రతి పొలానికి అందించాలని హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థఅధ్యక్షులు హరిసింహనాయుడు కోరారు.

## వలసలు వెళ్ళొద్దండి.....

### ఉపాధి హామీ పనులు కల్పిస్తాం

### ఎంపిడిఓ సుహాసినమ్మ

మండల పరిధిలోని బింగిదొడ్డి గ్రామ పంచాయితీలో ఎంపిడిఓ సుహాసినమ్మ, ఈఓఆర్డి రవికిషోర్, ఏపిఓ లక్ష్మన్నలు శుక్రవారం ఉపాధి హామి పనులను పరిశీలించారు. అదేవిధంగా బింగిదొడ్డి గ్రామ పంచాయితీలో వలసలు వెళ్ళొద్దండి, ఉపాధి పనులు కల్పిస్తామంటూ గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కావున గ్రామంలోని ప్రజలెవ్వరూ పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళకూడదని, గ్రామాలలో చేపట్టే ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ

# ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ



రికార్డులను తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్

**అవుకుమేజర్,న్యూస్:** మండలంలోని అవుకులో మండల వ్యవసాయ అధికారి వి. అబ్దుల్ హక్ పట్టణంలోని ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలను అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. యూరియా ఎం.ఆర్.పి కంటే ఎక్కువ ధరకు అమ్మితే చర్యలు తప్పవని రైతు అడిగిన ఎరువును మాత్రమే విక్రయించాలని, యూరియాతోపాటు లింకు ఎరువును తీసుకోమ్మని రైతులకు ఒత్తిడి చేయకూడదని అలాగే రైతు నుండి ఏదైనా ఫిర్యాదు అందితే కచ్చితంగా తగు చర్యలు తీసుకోనబడునని మండల వ్యవసాయ అధికారి హెచ్చరించారు. అవుకు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో యూరియా మరియు ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని ముఖ్యంగా యూరియాకు కొరత లేదని తెలియజేశారు. రైతులు రబీ పంటకు సంబంధించి ఫిబ్రవరి 25వ తారీఖులోపు పంట నమోదు మరియు ఈకేవైసి చేయించుకోవాలని తెలియజేశారు.

# మత్స్యకార వలలకు నిప్పు..

## రూ.8 లక్షల వలలను తెలంగాణ అటవీ శాఖ అధికారులు కాల్చివేశారని బాధితుల ఆరోపణలు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యామ్ దిగువన గల కృష్ణానది తీరం వెంట దాదాపుగా 25 కిలోమీటర్ల దూరంలో మత్స్యకారులు నివాసముండే గుడారాలను,వలలను తెలంగాణ అటవీశాఖ అధికారులు తగలబెట్టినట్లు బాధితులు వాపోయారు.ఎన్నో సంవత్సరాలుగా చేపల వేట ద్వారా 6 మంది ఆడపిల్లలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్న తమపై అటవీశాఖ అధికారులు దౌర్జన్యం చేశామన్నారు.తెలంగాణ అటవీ శాఖ అధికారులు వచ్చి డీజిల్ పోసి రూ.8లక్షల విలువ చేసే వలలను తగలబెట్టారని మత్స్యకారుడు నూకరాజు కన్నీరుమున్నీరయ్యారు. కాగా అటవీ శాఖ అధికారులు మాత్రం కృష్ణానది తీరం వెంట గుడారాలు వేసుకొని జీవనం సాగించటం నిషేధమని పేర్కొన్నారు.

# పలు కార్యక్రమాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని చెంచుకాలనీ నందు జరుగుతున్న పలు కార్య క్రమాలను ఎంపీడీవో మధు సూదన్‌రెడ్డి పరిశీ లించారు. శుక్రవారం మొదటగా ఆధార్ నమోద్ కార్యక్రమాన్ని పరిశీలిం చారు. అలాగే గండిపేట ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంను తనిఖీ చేసి అనంతరం1, 2, 5 సచివాలయాలను తనిఖీ చేసి ప్రభుత్వ సర్వేలన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని, బయోమెట్రిక్ నమోదును తప్పని సరిగా చేయాలని వారికి సూచనలు చేశారు.

# ఈ నెల 26న మాంసం విక్రయాలు బంద్

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాంసం విక్రయాలను నిషేధిస్తున్నట్లు బనగానపల్లె ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు. గణతంత్ర దినోత్సవం రోజు చికెన్, మటన్, ఇతర జంతు బలులను చేయవద్దని వీటిని అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# శ్రీ చౌడేశ్వరీదేవికి పల్లకీ సేవ



పల్లకి సేవలో అమ్మవారు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి పల్లకి సేవను శుక్రవారంనాడు ఆలయ కార్యనిర్వహణ అధికారి మరియు అసిస్టెంట్ కమీషనర్ కామేశ్వరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో అలంకరించి పల్లకిలో కూర్చొబెట్టి హాజరైన భక్తుల సమక్షంలో పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.